నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
మంగళవారం | అక్టోబర్ 02, 2024 | www.navatelangana.com

ఎంపీడీఓ కార్యాలయంలో రక్త నమూనాల సేకరణ

నవతెలంగాణ-భైంసా



ప్రస్తుతం జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ఉద్యోగులు, ఉపాధి హామీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా రక్త నమూనాలను సేకరించారు. రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందించనున్నట్లు వైద్యులు డా.ప్రశాంత్ తెలియజేశారు. రక్త నమూనా సేకరణలో హెల్త్ ఆఫీసర్ సలీం, ఏఎన్ఎంలు పూల, ప్రేమలత, ల్యాబ్ టెక్నీషియన్ బాలాజీ ఉన్నారు.

గిరిజన శాఖ మంత్రి పదవి ఆదివాసులకే ఇవ్వాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



గిరిజన శాఖ మంత్రి ఆదివాసులకి ఇవ్వాలని ఆదివాసీ యువజన సంఘాల నాయకులు సిడాం సాయికుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కుమురం భీం భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లంబాడి వర్గానికి గిరిజన శాఖ మంత్రి ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి గిరిజన శాఖ మంత్రి ఆదివాసులకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసులకు మంత్రి పదవీ ఇస్తే గిరిజన గ్రామాలలో రోడ్డు, విద్యా సౌకర్యం కలుగుతుందన్నారు. సమావేశంలో కొమురం శ్రీకాంత్, ప్రసాద్, అశోక్ కుమార్, అరుణ్ కుమార్, ఆత్రం గంభీర్ పాల్గొన్నారు.

'తేమ'తోనే తంటాలు..!

- ప్రతి ఏటా అన్నదాతలకు ఎదురవుతున్న సమస్య
- తొలి పత్తిలో సహజంగానే తేమశాతం అధికం
- ధరలో భారీగా కోత విధిస్తుండటంతో ఆర్థికంగా నష్టం
- కొనుగోళ్లపై రేపు రైతులు, వ్యాపారులతో సమావేశం

తేమ..ఈ మాట పత్తి కొనుగోళ్లు జరిగినన్ని రోజులు రైతుల నోట వినిపించే మాట. పత్తి కొనుగోళ్ల సమయం రాగానే ఈ తేమ సమస్యతోనే రైతులు తంటాలు పడుతుంటారు. జిల్లాలో ప్రతి ఏటా ఉండే వాతావరణ పరిస్థితుల కారణంగా సహజంగానే పత్తిలో తేమ కొంత అధికంగా ఉంటుంది. దీంతో 8శాతం కంటే అధికంగా ఉంటే ఒక శాతానికి కిలో చొప్పున కోత విధిస్తున్నారు. అనేక ఆశలతో తొలి పత్తిని విక్రయించే రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. ప్రతి ఏటా సమస్య అన్నదాతలను వేధిస్తున్నా పరిష్కారానికి నోచుకోవడం లేదు. కొనుగోళ్ల సమయంలో ఈ సమస్య తలెత్తడంతో రైతులు ఆందోళన చెందడం కారణంగా విక్రయాలకు పలుమార్లు అంతరాయం కలుగుతున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ఏడాది పత్తి కొనుగోళ్లకు అధికారులు సిద్ధం కావడంతో తాజాగా మరోసారి ఈ సమస్య ప్రధానంశంగా మారనుంది. ఈ నెల 3న తేదీన జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో రైతులు, వ్యాపారులు,అధికారులతో కొనుగోళ్లపై సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రత్యేక కథనం..



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆసియాలోనే పేరుగాంచిన ఆదిలాబాద్ మార్కెట్‌లో ఈ ఏడాది పత్తి కొనుగోళ్ల ప్రారంభం కానున్నాయి. ఇప్పుడిప్పుడే రైతుల ఇంటికి చేరుతున్న పత్తి పంట మార్కెట్‌కు వచ్చే సమయం ఆసన్నమైంది. పత్తి కొనుగోళ్లపై ఈ నెల 3వ తేదీన రైతులు, వ్యాపారులు, అధికారులతో ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు కొనుగోళ్ల తేదీని ప్రకటించనున్నారు. ఇప్పటికే మార్కెట్లను సిద్ధం చేసిన అధికారులు దసరా పండగ తర్వాత ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. మరోపక్క కొనుగోళ్లలో భారత పత్తి సంస్థ(సీసీఐ) రంగంలో ఉంటున్నా.. 8 నుంచి 12శాతం మధ్యలో తేమ చూపిస్తేనే కొనుగోలు చేస్తోంది. అంతకుమించి ఒక్క శాతం అధికంగా చూపించినా కొనుగోలుకు నిరాకరిస్తోంది.దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ప్రయివేటు వ్యాపారులకు విక్రయించాల్సి వస్తోంది. ప్రయివేటు వ్యాపారులు సైతం సీసీఐ నిర్ణయించిన ధర కంటే తక్కువగానే నిర్ణయించడంతో రైతులకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర దక్కడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోపక్క ప్రయివేటు వ్యాపారులు 18శాతం తేమ ఉన్నప్పటికీ కొనుగోలు చేస్తున్నప్పటికీ 8శాతం దాటితే ఒక్కో శాతానికి ధరలో కోత విధిస్తున్నారు. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. ప్రభుత్వమే నిబంధనలు మార్చి తేమశాతాన్ని 18శాతం వరకు పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ ఏడాది 32 లక్షలు టార్గెట్..!

కిందటేడాది జిల్లాలో 4,12,436 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు చేయగా.. మార్కెట్‌కు 20,28,361 లక్షల క్వింటాల్‌ల పత్తి పంట మార్కెట్‌కు వచ్చింది. ఇందులో ప్రభుత్వ రంగ సంస్థ(సీసీఐ) కొనుగోలు చేసిన పత్తి అధికంగా ఉంది. సీసీఐ 15,72,988లక్షల క్వింటాల్‌లు కొనుగోలు చేయగా.. ప్రయివేటు వ్యాపారులు 4,50,374లక్షల క్వింటాల్‌లు కొనుగోలు చేశారు. ఈ ఏడాది జిల్లాలో 4,33,317లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా.. 32,42,650లక్షల క్వింటాల్‌ల పత్తి మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ ఏడాది పత్తి పంటకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7520 నిర్ణయించగా.. కిందటేడాది క్వింటాల్‌కు రూ.7020 ధర ఉండేది. ఈ ఏడాది కేవలం రూ.500మాత్రమే స్వల్పంగా పెరిగింది. కానీ ప్రస్తుతం పెట్టుబడి పెరిగిన నేపథ్యంలో ఈ ధర ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని రైతులు అభిప్రాయ పడుతున్నారు. మరోపక్క మార్కెట్‌లో రైతులకు అవసరమైన తాగునీరు, మూత్రశాలలు, కాంటాలు తదితర వాటిని ముందస్తుగానే బాగు చేయాల్సిన అవసరం ఉంది.

కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేశాం

గజానన్, మార్కెటింగ్ ఏడీ, ఆదిలాబాద్



ఈ ఏడాది పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఏర్పాట్లు పూర్తిచేశాం. మార్కెట్‌లో రైతులకు అవసరమైన వివిధ సౌకర్యాలు అందుబాటులో ఉంచుతాం. కొనుగోళ్ల ప్రారంభం విషయమై ఈ నెల 3వ తేదీన ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో సమావేశం ఉంటుంది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు కొనుగోళ్లు ప్రారంభిస్తాం.

పత్తికి సైతం బోనస్ అందించాలి

బండి దత్తాత్రి, రైతు సంఘం నాయకుడు



ప్రస్తుతం పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన ధర ఏ మాత్రం గిట్టుబాటు కాదు. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం ధర లేదు కాబట్టి ప్రభుత్వం పత్తికి సైతం బోనస్ ప్రకటించాలి. సన్నారకం వరికి ఇస్తున్న మాదిరిగానే పత్తికి కూడా కేటాయించాలి.మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలోనూ పత్తి కొనుగోళ్లు చేపడితే పోటీ వాతావరణం ఏర్పడి రైతులకు లాభం జరిగే అవకాశం ఉంటుంది.

అతి వేగం ప్రమాదాలకు కారణం

- ఎస్పీ గౌస్ ఆలం
- రోడ్డుప్రమాద ఘటన స్థలం పరిశీలన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతి వేగం ప్రమాదాలకు కారణమని ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. సోమవారం రాత్రి జాతీయ రహదారిపై గుడిహత్నూర్ మండలంలోని మేకలగండి వద్ద జరిగిన ప్రమాద స్థలాన్ని మంగళవారం ఎస్పీ పరిశీలించారు. వాహనదారులు జాతీయ రహదారిపై అతివేగంగా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. సూచిక బోర్డులు, రంబుల్ ట్రిప్స్, మరిన్ని ప్రమాద బోర్డులు, ఎల్లో బ్లీంకింగ్ లైట్స్, వేగ నియంత్రణ బోర్డులున్న ప్రదేశాలలో వాహన వేగాన్ని నియంత్రించాలని, జాతీయ రహదారిపై ఉన్న నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి, అక్కడ నియంత్రణ మార్గాలను అన్వేషించి, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాల నివారణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, జిగ్ జాగ్ పద్ధతులను, సాయంత్రం సమయాలలో వాహన తనిఖీలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్, ఇంద్రవెల్లి ఎస్ఐ డి సునీల్, ఎన్‌హెచ్ఏఐ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ నాయకులు ధర్నాలు చేయడం విడ్డురం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైతు భరోసాపై బీజేపీ నాయకులు ధర్నాలు చేయడం విడ్డురంగా ఉందని డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రజాసేవ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి ఉండి కూడా రాష్ట్రంలో ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతు భరోసాకు నిధుల విషయంలో సహకరించకుండా ఆందోళనలు చేయడం సిగ్గు చేటన్నారు. ఇచ్చిన హామీ మేరకు పది రోజుల్లో పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామన్నారు. నవంబర్ నాటిని రైతు భరోసా కూడా ఇస్తామన్నారు. ఎన్టీఎల్, బఫర్, నాలాలపై రాష్ట్ర వ్యాప్తంగా 28 వేల కట్టాడాలున్నాయన్నారు. వాటిపై ప్రతిపక్షాలు రద్ధంతం చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకులను లక్ష్యం చేసుకొని కేంద్రం ఈడీ, ఐటీ దాడులు చేయడం మానుకోవాలని హితవు పలికారు. లేని పక్షంలో రాష్ట్రంలో తాము అధికారంలో ఉన్నామని ప్రతి చర్యల కూడా ఉంటుందన్న విషయాన్ని గ్రహించాలని హితవు పలికారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-ఉట్నూర్

యువత అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంకే కంప్యూటర్ సెల్స్ అండ్ సర్వీసెస్ నూతన దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థలలో ఉద్యోగాల్లో సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఇల్లు దగ్ధం

- కాలిపోయిన ఇంటిని పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ- లోకేశ్వరం

విద్యుత్ షాక్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని గడ్‌చాందా గ్రామంలో చోటు చేసుకుంది. ఆర్ఐ బాలకిషన్, లలిత తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన డొంకేశ్వర్ నర్సవ్వ ఇల్లు మంగళవారం మధ్యాహ్నం సమయంలో విద్యుత్ షాక్‌తో పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఇంట్లో వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. స్థానికులు భైంసా అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. గ్రామానికి చేరుకున్న అగ్నిమాక శాఖ మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో ఎవరికి ప్రమాదం జరగలేదు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ అర్కా మోతిరాం సూచన మేరకు ఆర్ఐ బాలకిషన్, లలిత గ్రామానికి చేరుకొని ఘటన జరిగిన తీరును కుటుంబీకులకు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో దాదాపు రూ.6,50,000 ఆస్తినష్టం వాటిల్లినట్టు వారు తెలిపారు.



వయోవృద్ధుల గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ రాజర్షి షా
- ఘనంగ ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వయోవృద్ధుల హక్కులు, గౌరవానికి ఎవరైన భంగం కలిగిస్తే కఠిన చర్యలుంటాయని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంరక్షణకు పాటు పడాతమని ప్రతిజ్ఞ చేయించారు. అంతకు ముందు వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కలెక్టరు వివరించగా వాటి పరిష్కరం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ వయోవద్ధుల దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న నిర్వహించుకోవడం జరుగుతుందని, పెద్దల పట్ల నేటితరం చూపిస్తున్న వ్యవహార్శైలిని పరిగణనలోకి తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో ఈ సమస్యను చర్చించి వృద్ధుల దినోత్సవాన్ని జరుపుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించడం జరిగిందని తెలిపారు. వయోవృద్ధులకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగివుండాలని, నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండలం, డివిజన్ స్థాయిలో, గ్రామ స్థాయిలో వయోవృద్ధుల చట్టాలపై అవగాహన కల్పించాలని, అలాగే క్వార్టర్లీ రివ్యూ మీటింగ్‌లు ఏర్పాటు చేసి వారికున్న సందేహాలు, సమస్యలపై నివృత్తి చేయాలన్నారు. వారంలో ఒకరోజు సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వెల్‌నెస్ సెంటర్‌లలో కావాల్సిన సదుపాయాలు సమకూర్చడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హెల్త్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. సీనియర్ సిటిజన్స్ హియరింగ్‌కు కలెక్టర్ ఛాంబర్ కి రావడం ఇబ్బందికరంగా ఉన్నందున ఇకనుండి కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేస్తామన్నారు. అదనపు ఎస్పీ సురేందర్ మాట్లాడుతూ జిల్లాలో నివసిస్తున్న ఒంటరి సీనియర్ సిటిజన్స్ వివరాలు ఇవ్వాలని, పోలీస్ తరుపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన ఈసీజీ, మెడికల్ క్యాంపులు సందర్శించారు. వయోవృద్ధులను శాలువ, మెమోంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, డబ్ల్యూఓ సబిత, ఎంప్లాయిమెంట్ అధికారి మిల్క, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దేవిదాస్ దేశ్ పాండే, కస్తాల సుధాకర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-ఉట్నూర్



మండలంలోని హస్నాపూర్ (మారుగూడ) గ్రామానికి చెందిన వివాహిత కాజల్(25) మంగళవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. హస్నాపూర్‌కు చెందిన కాజల్‌కు ఐదేళ్ల కిందట మహారాష్ట్రకు చెందిన యువకుడితో వివాహమైంది. వీరికి సంవత్సరన్నర ఓ పాప ఉంది. భార్యాభర్తల మధ్య గొడవలతో ఇద్దరు ఒక్క సంవత్సరం నుండీ వేరువేరుగా ఉంటున్నారు. పాపను భవిష్యతులో ఎలా పోషించుకోవాలని మనస్థాపంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు కుటుంబీకులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మనోహర్ ఎస్సై తెలిపారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-తలమడుగు

లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం జరిగిన జోనల్ స్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీల్లో మండలంలోని సుంకేడి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. పదవ తరగతి విద్యార్థినులు అనూష, శిరీష, 9వ తరగతి భవిష్య, 7వ తరగతి శ్రీలత పాల్గొనగా అందులో ముగ్గురు అమ్మాయిలు రాష్ట్రస్థాయి పోటీలకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్, పీడీ నాందేవ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఈనెల 3 నుండి 5వ తేదీ వరకు నారాయణపేటలో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీల్లో పాల్గొంటారన్నారు.

చలో హైదరాబాద్ జయప్రదం చేద్దాం



నవతెలంగాణ-ఇచ్చోడ

ఈనెల 28న గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వరగంటి అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఇచ్చోడ మండలంలోని పలు గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నట్లు తెలిపారు. మౌళిక సదుపాయాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మూడంచెల పోరాట కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. సోమవారం లంచ్ అవర్‌లో పాఠశాల స్థాయిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈనెల 23, 24వ తేదీలలో కలెక్టర్, ఎమ్మెల్యేలకు మెమోరాండం ఇచ్చే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈనెల 28న చలో హైదరాబాద్ కార్యక్రమన్ని, గురుకుల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ ఇచ్చోడ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.శ్యాం సుందర్, చందా విఠల్, మండల కమిటీ సభ్యులు జ్ఞానోభా, మల్లేష్, అఖిల్ పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- ఆసిఫాబాద్

విద్యార్థులు జీవితంలో అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తరావు సూచించారు. జిల్లా కేంద్రంలో టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో టాస్క్ రీజినల్ సెంటర్ మేనేజర్ సాయికుమార్ అధ్యక్షతన నిర్వహించిన నిరుద్యోగ యువతకు జాబ్ మేళాకు డిపిఎం అన్నాజీ, ఎపిడి రామకృష్ణలతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత జీవితంపై ఒక నిర్దేశమైన ఆలోచనతో ఉండాలన్నారు. ఉద్యోగం చిన్నదైన, పెద్దదైన చేయాలని అప్పుడే అనుభవం వస్తుందని దానితో భవిష్యత్తు మరింత ఆనందంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకింగ్ హెచ్‌ఆర్ టీం సభ్యులు కుమార్, వినయ్, సేర్ప్ జేఆర్పి ఆనంద్ పాల్గొన్నారు.



పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ -ముధోల్

గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీపీఓ శ్రీనివాస్ అన్నారు. డ్రై డేలో భాగంగా మంగళవారం మండలంలోని చించాల, తరోడా, ముధోల్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మురుగు కాలువలు, నీటి కుళాయిలు, శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాలకు పర్మిషన్ తీసుకున్నారా లేదా అని కార్యదర్శులకు అడిగి తెలుసుకున్నారు. పర్మిషన్ లేకుండా నిర్మాణాలు చేపట్టారదన్నారు. అలాగే గ్రామంలో వివిధ వ్యాపార దుకణదారులు వెంటనే గ్రామ పంచాయతీ నుండి అనుమతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు ప్రసాద్, భాస్కర్ గౌడ్, అమిత ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
మంగళవారం | అక్టోబర్ 02, 2024 | www.navatelangana.com

డీఎస్సీ ర్యాంకర్‌కు సన్మానం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ఆదిలాబాద్ జిల్లా స్థాయి ఓపెన్ కోటగిరిలో 18వ ర్యాంక్, ఎస్సీ కేటగిరిలో ఫస్ట్ ర్యాంకు సాధించిన దవలే పురుషోత్తంను అంబేద్కర్ భవనంలో శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోహర్, సోస్ కాంబ్లే, భీమ్ ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పారత్వగ్ సందీప్, మండల అధ్యక్షులు ఉత్తం సూర్యవంశీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉత్తం, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ నాయకులు కామరాజ్ వాఘ్మారె, సునీల్ కాంబ్లే, శివరాజ్ పాల్గొన్నారు.

పాఠశాలలో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



స్వచ్ఛ తా హీ సేవ కార్యక్రమంలో భాగంగా నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ సినియర్ బ్రాంచ్ మేనేజర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో పట్టణంలోని సంజయ్ నగర్‌లో గల ఉన్నత పాఠశాల ఆర్పీఎల్‌లో స్వచ్ఛ తా ప్రతిజ్ఞ నిర్వహించారు. మంగళవారం పాఠశాల ప్రార్ధనలో వారు పాల్గొని స్వచ్ఛతపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. పర్యావరణ పరిక్షణలో మొక్కల పాత్రను విద్యార్థులకు తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవని సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎస్, మహేందర్, ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నదానం జగదీశ్వర్, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

- ఏజెన్సీలో జోరుగా భవనాల నిర్మాణం
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



ఏజెన్సీలో జోరుగా గురిజనేతరులు అక్రమ భవనాలు నిర్మిస్తున్న దీనికి కాపాడాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ అక్రమ నిర్మాణ దారులకు కొందరు రాజకీయ నాయకుల అండదండలున్నాయని తెలుస్తోంది. ఏజెన్సీలో ఆదివాసుల కోసం 1/70, పేసా చట్టం ప్రకారం 1969 తరువాత గిరిజనేతరులు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. ప్రస్తుతం నిర్మాణాలు చేపటుతున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఇటీవలే కలెక్టర్, ఐటీడీఏ పీఓ ఆదేశించారు. అయిన దీనిని ఆరికట్టాల్సిన అధికారులు నామ మాత్రంగా వ్యవహరిస్తున్నారు. ఏజెన్సీలో ప్లాట్లు అమ్మడం, కొనడం నిషేధం. అయిన కొందరు అక్రమార్కులు దర్జాగా ప్లాట్లను కొని కేవలం ఒక బాండ్ పేపర్‌పై వీలు నామాను రాసు కుంటున్నారు. దాని తరువాత గ్రామ పంచాయతీలో తమ పేర్లను నమోదు చేసుకొని ఇంటి నెంబర్లను తీసుకొని గ్రామ పంచాయతీ రికార్డులో తమ పేర్లను నమోదు చేసి ఇంటి ట్యాక్స్‌ను చెల్లిస్తున్నారు. ఇదంతా కొన్ని రోజులుగా గట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న వ్యవహారం. ఈ అక్రమదారులు ఏజెన్సీలో భూముల ధరల విలువ కంటే అధికమొత్తంలో డబ్బులు చెల్లించి ప్లాట్లను కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఏజెన్సీలో నివసించే గిరిజనులకు ఇంటి నిర్మాణం చేపట్టాలన్న ధరలు అమాంతంగా పెరిగి పోవడంతో స్థలం కొనుగోలు చేయలేక పోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఏజెన్సీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టాలని ఆదివాసులు కోరుతున్నారు.

ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలి

గోడం గణేష్, తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ కోకన్వీనర్.



ఏజెన్సీ 1/70, పేసా చట్టానికి విరుద్ధంగా భవనాల నిర్మాణాలు చేపడుతున్న వారిపై సంబంధిత అధికారులు కేసులు నమోదు చేయాలి. ఏజెన్సీ చట్టాలను రక్షించాలి. వీరికి సహకరిస్తున్న నాయకులపై సైతం కేసులను నమోదు చేయాలి.

పీపీ మధుకర్‌కు ఆదివాసుల సన్మానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మేకల మధుకర్‌ను ఆదివాసీలు కలిశారు. మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. గతంలో ఫస్ట్ ఎడిషన్ కోర్టు పీపీగా ఉన్న మేకల మధుకర్ తన పదవీ కాలం ముగియడంతో మరోసారి రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ కోర్టులో నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మధుకర్‌ను నియమించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆదివాసీలు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల నుండి ఇప్పటివరకు జిల్లా కోర్టులో ఏ ఒక్కరికీ కూడా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించలేదన్నారు. కానీ ఇప్పుడు ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గం నుండి జిల్లా కోర్టులో నియమించడంపై తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ యువ నాయకుడు కినకే సురేష్, పెందూర్ మోహన్, కుమ్మర గులాబ్, నాయకులు పాల్గొన్నారు.

కేటీఆర్ బహిరంగ క్షమాణ చెప్పాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మంత్రి కొండా సురేఖపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియా వేదికగా ట్రోల్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనికి బాధ్యత వహిస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ అన్నారు. లేదంటే మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇటీవల మెదక్ పర్యటనకు వెళ్లిన మంత్రిని ఎంపీ రఘునందవ్ రావ్ పూలమాల వేసి స్వాగతం పలికారని దీన్ని పట్టుకొని సోషల్ మీడియాలో ఓ మహిళను, అందులో ఒక మంత్రిని పట్టుకుని ట్రోల్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. వెంటనే బేషరతుగా క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల మీకున్న గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



నవతెలంగాణ-ఉట్నూర్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి లక్ష్మణ్ అన్నారు. స్వచ్ఛ తా హి సేవ కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చేరాల లక్ష్మణ్ ప్రతిజ్ఞ చేయించారు. దీంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంలో వారు చేయాల్సిన సేవ, సమాజంలో వారి పాత్ర గురించి ప్రిన్సిపాల్ ధనరాజ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, సువర్ణ, శ్రీలత, గణేష్, వినోద్, తిరుపతి, సుజాత, సవిన్, దశరథ్, రూప, శివ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమయానుకూలంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-పెంబి

రైతులు సాగు చేస్తున్న పంటలలో సమయానుకూలంగా సస్యరక్షణ చర్యలను చేపట్టాలని వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఇటిక్యాల, లోతుర్రే తండా, కృష్ణ నాయక్ తండ గ్రామాలలో వివిధ పంట పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో పత్తి పంట కాయలు కాసే దశలో ఉన్నట్టుగా తెలిపారు. ఎక్కువ శాతం పత్తి పంటలలో కాయలు తయారై పక్వదశకు చేరుకోవడానికి సిద్ధంగా ఉందనీ, ఈ దశలో పత్తి పంటలో కాయతోలుచు పురుగుల ఉధృతి అధికంగా ఉంటుందని తెలిపారు. అనంతరం పెంబి రైతు వేదికలో రైతులతో సమావేశమై పత్తిలో కాయ తోలుచు పురుగుల ఉధృతిపై రైతులకు అవగాహన కల్పించారు. పత్తిలో కాయ తొలుచు పురుగులను గమనించిన వెంటనే తయోడికార్బ్ 1.5 గ్రా, ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రాములు, క్లోరన్ట్రా నిలిప్రోల్ 0.3 గ్రాములు అనే సస్య రక్షణ మందులలో ఏదో ఒకదానిని లీటరు నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు. సరైన సమయంలో తీసుకునే సస్యరక్షణ చర్యల వల్లనే పంటలో మేలైన దిగుబడులు సాధించవచ్చని ఈ సందర్భంగా రైతులకు సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఉట్నూర్

గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్అండ్‌బీ, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న రోడ్డు, నీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సైతం గ్రౌండ్ లెవల్‌లో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలతో మమేకమౌతు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యల పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

భగీరథ సహాయకులు వచ్చారు



నవతెలంగాణ-నార్నూర్

గ్రామాల్లో మిషన్ భగీరథ మంచినీటిని సక్రమంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం భగీరథ సహాయకులను నియమించింది. ప్రతి గ్రామం నుంచి ప్రతిభ వంతులైన కార్మికులను ఒకరిని గుర్తించి వారిని ఈనెల 27 నుండి మంగళవారం వరకు భగీరథ డీఈ శ్రీనివాస్ అధికారులతో కలిసి మండల కేంద్రంలో ఐదు రోజుల పాటుగా శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తయిన సందర్భంగా ఎంపీడీఓ జవహర్ లాల్ ఎంపీఓ స్వప్న శీలా మండలంలోని 23 గ్రామ పంచాయతీ భగీరథ సహాయకులకు శిక్షణ పత్రాన్ని అందజేశారు.

సంస్కృతి, సాంప్రదాయలను కాపాడుకోవాలి

నవతెలంగాణ-ఉట్నూర్

సంస్కృతి, సాంప్రదాయలను కాపాడుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రతాప్ సింగ్ అన్నారు. బతుకమ్మ పండగ సంబరాల్లో భాగంగా మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యపకులు, సిబ్బంది, విద్యార్థులు అందరూ కలిసి బతుకమ్మ ఆడారు. రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలోనంటూ ఆడుతూ పాడారు. ఈ సంధ్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి ప్రసాద్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ నర్సింగ్ రావు, పీడీ అనిత, చంద్రశేఖర్, డాక్టర్ రవీందర్, డాక్టర్ కిషన్ ఉన్నారు.



రంగు రంగు పూలతో తొలి రోజు బతుకమ్మ



నవతెలంగాణ-తాంసి

తెలంగాణ రాష్ట్ర మహిళ సంస్కృతిలో భాగంగా మంగళవారం రోజున తాంసి, బీంపూర్ మండల కేంద్రాలతో పాటు మండలల్లోని అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలతో పాటు కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి విద్యార్థులు పాఠశాలలకు తీసుకువచ్చారు. మహిళ సిబ్బందితోపాటు విద్యార్థినులు బతుకమ్మ సంబరాలు బతుకమ్మ పాటలకు అనుగుణంగా కోలలు, నృత్యాలు చేశారు. అనంతరం గ్రామాల సమీపంలోని బాగుల్లో బతుకమ్మ నిమజ్జనం చేశారు.

ఇంటిబాట పట్టిన విద్యార్థులు : రద్దీగా బస్టాండ్



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

దసరా సెలవుల సందర్భంగా ప్రభుత్వం 13 రోజుల పాటు సెలవులు ప్రకటించడంతో మంగళవారం విద్యార్థులు ఇంటిబాట పట్టారు. ఈ నెల 2 నుంచి 14 వరకు సెలవులు రావడంతో గురుకుల పాఠశాలలు, వసతీ గృహ విద్యార్థులతో స్థానిక బస్టాండ్ రద్దీగా మారింది. వారి తల్లిదండ్రులు వచ్చి ప్రత్యేక వాహనాలలో, బస్సుల్లో వారిని ఇంటికి తీసుకెళ్ళరు. దింతో హాస్టల్ ఆవరణలు సందడిగా మారింది. బస్సుల కోసం విద్యార్థులు వేచి చూస్తూ బస్సు రాగానే ఎక్కడానికి పరుగులు తీశారు. మరోవైపు దసరా నేపథ్యంలో ఆర్టీసీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 412 బస్సులను ఏర్పాటు చేసింది.

చరిత్రాత్మక ప్రదేశాల గురించి యువత తెలుసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దేశంలోని పర్యాటక, చరిత్రాత్మక ప్రదేశాల గురించి యువత తెలుసుకోవాలని ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన ఎనిమిది మంది రైడర్‌లు లడక్ యాత్ర చేపట్టగా మంగళవారం కలెక్టర్ బంగ్లా వద్ద వారికి యాత్రకు జెండా ఊపి ప్రారంభించి సాగనంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రాత్మక ప్రదేశాలను సందర్శించడానికి పట్టణానికి యువకులు బైక్‌పై వెళ్తున్నారన్నారు. 7 వేల కీలోమిటర్ల యాత్ర కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో గిరిజన క్రీడాలాభివృద్ధి అధికారి పార్థసారథి, ఫెరోజ్, రైడర్లు ఎర్ర విజయ్, అనిల్, భారత్, విజ్ఞాన్, అదిల్, హాది, లివింత్, శంకర్ ఉన్నారు.

విధి నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ-తాంసి



విధుల్లో ఉండాగానే గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మంగళవారం మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో జరిగింది. జైనథ్ మండలంలోని బెలగాం గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ గంగన్న(58) తాంసి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం స్టేషన్‌లో విధులకు హాజరయ్యారు. అకస్మాత్తుగా ఒక్కొక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. వెంటనే సిబ్బంది 108కు సమాచారం అందించారు. అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. అదే పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా తన కుమారుడు చిరంజీవి పనిచేస్తున్నాడు. మృతుడు తోటి సిబ్బందితో పాటు అందరితో కలిసి మెలిసి ఉండేవాడని తోటి సిబ్బంది కన్నీటి పర్యంతమయ్యారు.

గునుగు పూలకు భలే గిరాకీ



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

దసరా పండగ వేళా గునుగు, బంతి పూలతో పాటు తంగేడు పూలకు భలే డిమాండ్ ఏర్పడింది. సదూర ప్రాంతాల నుంచి ఈ పూలను సేకరించడంలో వ్యాపారులు నిమగ్నమయ్యారు. జన్నారంకు చెందిన ఓ వ్యాపారి మండల కేంద్రంలోని వివిధ చెరువులు, పడావు భూముల నుంచి ఈ గునుగు పూల కోసం రావడం గమనార్హం. దీంతో రోజు కూలీ చేసే వారికి ఉపాధి అవకాశాలు దొరకడంతో హర్షం వ్యక్తమవుతోంది. ఈ పండగ వేళ తాము ప్రతి రోజు రూ.ఐదు వందల వరకు సంపాదిస్తున్నట్లు తెలిపారు.

పిల్లలోని నైపుణ్యాలను గుర్తించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం తల్లిదండ్రులతోనే సాధ్యమవుతుందని, ఆ దిశగా తమ పిల్లలోని నైపుణ్యాలను గుర్తించాలని టూ టౌన్ సీఐ కరుణకర్ రావ్ అన్నారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో పేరు సాధించిన మాస్టర్ మైండ్ పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్న సాయిలోహిత్‌ను పాఠశాలలో మంగళవారం సత్కరించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలకు వచ్చిన ఆయనకు విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం సాయిలోహిత్ మేదోశక్తిని సీఐ పరిశీలించి అభినందనలు తెలిపారు. ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐను పాఠాశాల యాజన్యం తరపున సత్కరించారు. పిల్లల్లో అపరమైన మెదోశక్తి ఉంటుందని తల్లిదండ్రులు వాటిని గుర్తించి ప్రోత్సహిస్తే విజయాలు సాధిస్తారని సీఐ కరుణకర్ రావ్ అన్నారు. దానికి నిదర్శనమే సాయిలోహిత్ అని తెలిపారు. పాఠశాల యాజమాన్యం కూడా బాబు ఫీజులో 50 శాతం భరించడం సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో ప్రముఖ స్త్రీ వైద్యనిపుణురాలు విజయ, పాఠశాల డైరెక్టర్ సాయిని రవి, ప్రిన్సిపాల్ వసీం పాల్గొన్నారు.

హైడ్రాపై ప్రతిపక్షాలవి అనవసర రాద్ధాంతం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ద్వారా చేపట్టిన అక్రమాల కూల్చివేతలను వ్యక్తిగతంగా పార్టీ పరంగా సమర్థిస్తున్నని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ చేపట్టిన ఈ మహా యజ్ఞాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. హైదరాబాద్‌లో మూసీ నది చుట్టూ 28 వేల అక్రమ కట్టడాలున్నాయని గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కేసీఆర్ స్వయంగా వెల్లడించారని, వాటిని నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని చెప్పాడని గుర్తు చేశారు. ఐతే ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్, సీఎం రేవంత్ రెడ్డి అక్రమణలు తొలగిస్తుంటే మాజీ మంత్రి కేటీఆర్ తప్పు పట్టడమేంటని ప్రశ్నించారు. ఆదిలాబాద్‌లోని ఖానాపూర్ చెరువు బాధితులకు అండగా ఉంటామని చెప్పిన మాజీ మంత్రి జోగురామన్న మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఎందుకు వారిని అడ్డుకోలేదని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు షేక్ పాషా, కుంటల రాములు, అర్దాంగి రమేష్, కాంద్యాల గణేష్, బెజ్జంకి నర్సింగ్ రావు, నగరం అశోక్, డాక్టర్ బాబా, కార్తిక్ పాల్గొన్నారు.

క్రీడల్లో కోల్ ఇండియా స్థాయిలో రాణించాలి

నవతెలంగాణ-రెబ్బెన

డబ్ల్యూ పీఎస్‌జీఏ 91వ వార్షిక క్రీడా పోటీ లో భాగంగా బెల్లంపల్లి ఉద్యోగులు కోల్డ్ ఇండియా స్థాయిలో రాణించాలని బెల్లంపల్లి ఏరియా గోలేటి డిస్పెన్సరీ సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ మురళీమోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ క్రీడాకారులు ప్రతిభతో సింగరేణి కీర్తిని దేశవ్యాప్తంగా విస్తరింప చేయాలన్నారు. మంగళవారం ఎబ్ల్యూ బీఎస్ అండ్ జీఏ 91వ వార్షిక క్రీడా పోటీల భాగంగా గోలేటిలోని భీమన్న మైదానంలో డిపార్ట్‌మెంటల్ ఫుట్బాల్ క్రీడా పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫుట్ బాల్ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడాని పేర్కొన్నారు. ఫుట్‌బాల్ క్రీడలో ఫిట్నెస్ అతి ముఖ్యమైన అంశమన్నారు. బెల్లంపల్లి ఉద్యోగ క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణికి మంచి పేరు తేవాలన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు నియర్ బై పోటీలో పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్, జనరల్ కెప్టెన్ చంద్రకుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'వసుంధర' ఫ్రెషర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కాగజ్‌నగర్ పట్టణంలోని వసుంధర జూనియర్, డిగ్రీ కళాశాల యాజమాన్యం మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించింది. స్థానిక పటేల్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో కళాశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఫ్యాషన్ షో అందరిని ఆకట్టుకుంది. పాత, కొత్త విద్యార్థుల మధ్య స్నేహ భావాన్ని పెంపొందించడంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఎంతగానో ఉపయోగ పడతాయని కళాశాల కరెస్పాండెంట్ కె. రాజమౌళి అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ ఆర్ నిరత్కర్,వసుంధర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. ప్రేమలత, అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

హత్యయత్నం కేసులో ముగ్గురికి జైలు

నవతెలంగాణ-కౌటాల

అమ్మాయిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడనే నేపంతో వ్యక్తిని హత్య చేయబోయిన కేసులో ముగ్గురు వ్యక్తులకు మూడు సంవత్సరాల జైలుతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా అసిస్టెంట్ సెషన్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి మంగళవారం తీర్పునిచ్చారు. కౌటాల సీఐ ఎం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కౌటాల మండలంలోని గుండాయిపేట గ్రామానికి చెందిన ఎలుమలె సాయిరాం అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని గుండాయి పేట గ్రామానికి చెందిన నాగపురి శంకర్, నాగపురి పంకజ్, నాగపురి సందీప్‌ను ముగ్గురు వ్యక్తులు సాయిరాంని కొట్టి ఒక బావిలో పడేయడం జరిగింది. సాయిరాం ఈత రావడంతో బ్రతికి వచ్చి వాళ్ళ ఇంట్లో వాళ్లకు విషయం చెప్పడంతో సాయిరాం తండ్రి ఎల్ములే గణపతి గత సంవత్సరం ఆగస్టులో సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేయడంతో ఎస్సై మధుకర్ కేసు నమోదుచేసి, పీపీ ప్రసాద్ కోర్టులో సాక్షులను హాజరు పరచగా జడ్జీ విచారణ జరిపి నేరం రుజువు కావడంతో సదరు వ్యక్తులపై హత్యాయత్నం కేసు కింద మూడు సంవత్సరాల జైలుతో పాటు ఒక్కొక్కరికి రూ. వెయ్యి జరిమానా విధించారని తెలిపారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషిచేసిన ప్రస్తుత కౌటాల సీఐ ఎం రమేష్, ఎస్సై మధుకర్ కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ డీవీ. శ్రీనివాసరావు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా సైన్స్ డ్రామా ఫెస్టివల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. సైన్స్ డ్రామా ఫెస్టివల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ జనకాపూర్ పాఠశాల విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ డ్రామా ఫెస్టివల్ రాష్ట్ర స్థాయి పోటీలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉదయబాబు, ఉపాధ్యాయులు ధర్మపురి వెంకటేశ్వర్లు, వడ్లూరి రాజేష్, జాడి సంతోష్ పాల్గొన్నారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

నవతెలంగాణ-ఆసిఫాబాద్





సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఐక్యంగా ఉంటే వారి సమస్యలు పరిష్కారం సాధ్యమవుతాయని ఎస్జీటీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశం అన్నారు. జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో జిల్లా అధ్యక్షుడు తార్లపల్లి శ్రావణ్ అధ్యక్షతన నిర్వహించిన ఎస్జీటీల ఆత్మీయ సమ్మేళనం, నూతన జిల్లా కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేసే ఏకైక సంఘం తమదేనన్నారు. ఐక్యంగా ఉన్నప్పుడు సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఇటీవల విడుదల చేసిన జీఓ నెంబర్ 25 ప్రాథమిక విద్యవ్యవస్థను చిన్నభిన్నం చేసేలా ఉందన్నారు. జీఓ 317 బాధిత ఉపాధ్యాయులు తలపెట్టిన గాంధీభవన్ శాంతి ర్యాలీకి మద్దతు ఉంటుందన్నారు. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రకారం పని సర్దుబాటు చేయాలన్నారు.

నూతన కార్యవర్గం

ఎస్జీటీ సంఘం నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా లకావత్ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చునార్కార్ చైతన్య కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులుగా తాళ్లపల్లి శ్రావణ్, జిల్లా గౌరవ సలహాదారుగా మర్సుకోల తిరుపతి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా దుర్వ నిరంజన్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నాయికిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా భూక్య శంకర్, నాగో రావ్, రాథోడ్ మహేందర్, జిల్లా కార్యదర్శిలుగా జాదవ్ సచిన్, నైతం సంజీవ్, అదే శివాజీ, మహిళా అధ్యక్షురాలుగా గట్టు భాగ్యలక్ష్మి, జిల్లా ప్రచార కార్యదర్శిగా రత్నం శివ ఎన్నికయ్యారు.

ఆదివాసీ సంఘాలతో సమావేశం

నవతెలంగాణ-కెరమెరి

వచ్చేనెల 17న ఆదివాసుల ఆరాధ్య దైవం కుమురం భీం 84వ వర్ధంతిని విజయవంతానికి గిరిజన సంఘాలన్నీ ఐకమత్యంతో పని చేయాలని భీం వర్ధంతి ఉత్సవ కమిటీ చైర్మెన్ పెందూర్ రాజేశ్వర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో గిరిజన సంఘాల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. కుమురం భీం వర్ధంతికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఆదివాసీ గిరిజనులు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటు పాటు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వర్ధంతి రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా గిరిజన యువత కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కన్వీనర్ పెందుర్ కనక ప్రభాకర్, మాజీ జడ్పీటీసీ దుర్పాదబాయి, సోము, విజయ్ పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

నవతెలంగాణ-వాంకిడి

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ వినయ్ ఆధ్వర్యంలో సవాతి, దొడ్డిగూడ, చౌపంగూడ, పిప్పరగొంది, వాంకిడి గ్రామ పంచాయతీ సిబ్బందికి 40 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఆర్‌డీఓ దత్తురావ్, ఎంపీఓ జావీద్, ఆకస్మికంగా సందర్శించి జరుగుతున్న వైద్య పరీక్షల గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల సెక్రటరీలు, ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, పీహెచ్ ఎన్ క్రిస్టియనా, హెచ్ఎస్ అనసూయ, ఎంఎల్ హెచ్ పీ మమత, సౌమ్య, ఏఎన్ఎం రుక్మిణి, హెల్త్ అసిస్టెంట్ భగవాన్‌దాస్ పాల్గొన్నారు.



వయోవృద్ధుల సంక్షేమానికి కృషి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా మహిళా శిశువృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి భాస్కర్ అధ్యక్షతన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి కలెక్టర్ వెంకటేష్ ధోత్రే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినంతరం మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని, వయోవృద్ధులు కుటుంబ సంక్షేమం కోసం ఎల్లప్పుడు తపన పడుతూ ఉంటారని, వారి పోషణ, సంరక్షణ మన అందరి బాధ్యతని అన్నారు. ప్రభుత్వం వయవృద్ధుల సంక్షేమం కోసం పటిష్టమైన చట్టాలు తీసుకురావడం జరిగిందని, వారి సంక్షేమం, పోషణ పట్ల నిర్లక్ష్యం వహించిన కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వయోవృద్ధుడు తాము పుట్టి పెరిగిన ప్రాంతాలలో ఉండేందుకు ఇష్టపడతారని, వృద్ధులు తమ సమస్యలపై నేరుగా తనను కలవవచ్చని తెలిపారు. కాగజ్‌నగర్‌లో వృద్ధాశ్రమం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వయోవృద్ధుల మానవత్వం, త్యాగం, అనుభవం ఆవితరాలకు తెలియజేయాలన్నారు. అనంతరం వయోవృద్ధులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బానోత్ దత్తారాం, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాచర్ల బుచ్చమ్మ, కార్యదర్శి లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, సఖీ సిబ్బంది, సాధికారత కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి ఈనెల 14 వరకు పాఠశాలలకు దసరా సెలవులు ఇవ్వడంతో జిల్లా కేంద్రంలోని పలు విద్యాసంస్థల్లో మంగళవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

సరస్వతి శిశు మందిర్‌లో

స్థానిక సరస్వతి శిశు మందిర్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి పెద్ద మొత్తంలో బతుకమ్మ పాటల మీద నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు హరిప్రియ, రమాదేవి వైష్ణవి, దుర్గ, శారద, సరిత అమరావతి, స్వాతి, శ్వేత, సానియా, ఉమా, అనుష, శ్రీలక్ష్మీ, మౌనిక, రాజేశ్వరి పాల్గొన్నారు.

మాతృశ్రీ జూనియర్ కళాశాలలో

మాతృశ్రీ జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ ప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలాజీ, సిబ్బంది లింగమూర్తి, సాయి, తోపాటు మహిళా సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో

జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఉదయం నుండి బతుకమ్మ సందడి నెలకొంది. పాఠశాల ప్రిన్సిపల్ మహేష్ ఆధ్వర్యంలో తరగతుల వారీగా విద్యార్థినులు బతుకమ్మలు తయారు చేసుకోగా వారితో కలిసి మహిళా అధ్యాపక బృందం బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

కౌటాల : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు నారాయణ సింగ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అన్ని రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందంగా పేర్చిన బతుకమ్మలలో మొదటి బహుమతి రావుల స్వాతి, రావుల శ్వేత టీం దక్కించుకోగా ద్వితీయ బహుమతి విర్దండి మహేశ్వరి, చౌదరి వైష్ణవి టీం దక్కించుకున్నారు. మొత్తం 18 టీమ్స్ పాల్గొన్నాయి. ప్రోత్సాహక బహుమతులు పద్మశాలి సంఘం కౌటాల మహిళా అధ్యక్షురాలు మార్త చంద్రకళ తరపు ఇచ్చారు.

పెంచికల్‌పేట్ : మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మంగళవారం తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో ఉత్సాహంగా ఆడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బతుకమ్మ పండుగ అవస్యకతను తెలియజేశారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలలో డీజే పాటలతో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదగిరి, షేక్ బడే సాహెబ్, గంగాభవాని, లక్ష్మీ, సంతోష్, భారతి, ధనరాజ్, అఫ్తాబ్, ఈశ్వర్ రావు, భాగ్యశ్రీ, నాగరాణి, ప్రియాంక, సతీష్, ఉజ్వల, ఆత్మారాం పాల్గొన్నారు.



ఆసిఫాబాద్

దహెగాం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. కళాశాలకు దసరా సెలవుల నేపథ్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగిందని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెజ్జూరు : మండలంలోని ఆయ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాలలకు బుధవారం నుంచి ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కస్తూర్బా పాఠశాల, జ్యోతిబాపూలే విద్యాలయంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా తయారుచేసి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు ఆటపాటలతో మద్య నృత్యాలు చేశారు.



పెంచికల్‌పేట్



బెజ్జూర్

బతుకమ్మ పండుగ సంబరాలకు సర్వం సిద్ధం

- తొమ్మిది రోజుల పాటు తీరొక్క నైవేద్యాలు
- తెలంగాణ ఉద్యమానికి గుర్తింపు తెచ్చిన పండుగ
- నేటి నుండి ప్రారంభం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బతుకమ్మ పండుగ తెలంగాణా రాష్ట్రంలో ఆశ్వయుజమాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరి) పండగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది.



బతుకమ్మ పండుగ విశిష్టత

సెప్టెంబరు, అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగల నెలలు. ఈ నెలలలో రెండు పెద్ద పండుగలు జరపబడతాయి. ఈ పండుగలకు కనీసం పదిహేను రోజులు అటువైపు, ఇటువైపు అంతా పండుగ సంబరాలు, కుటుంబ కోలాహలాలు, కలయకలుతో నిండిపోయుంటుంది. ఈ పండుగలలో ఒకటి బతుకమ్మ పండుగ, మరోకటి దసరా (విజయ దశమి). అయితే బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సాంస్కృతిక ప్రతిక పండుగ.

తీరొక్క పూలతో బతుకమ్మలు

రంగు రంగుల పూలతో త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ పాడే బతుకమ్మ పాటలు పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్థిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతికగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. పాటల వెనుక ఉండే మర్మం ఇదే.

తొమ్మిది రోజుల బతుకమ్మ నైవేద్యాలు

తొమ్మిది రోజులపాటు ప్రతిరోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువకులు, యువతులు పాల్గొంటారు. చివరిరోజు సద్దుల బతుకమ్మ అంటారు. ఈరోజు మాత్రం నైవేద్యాన్ని మహిళలు తయారు చేస్తారు. ఎంగిలి పూల బతుకమ్మ మహా అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు. అటుకుల బతుకమ్మ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు. ముద్దపప్పు బతుకమ్మ ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు. నానే బియ్యం బతుకమ్మ నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు. అట్ల బతుకమ్మ అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు. అలిగిన బతుకమ్మ ఈరోజు ఆశ్వయుజ పంచమి. నైవేద్యమేమి సమర్పించరు. వేపకాయల బతుకమ్మ బియ్యం పిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. వెన్నముద్దల బతుకమ్మ నువ్వులు, వెన్న లేదా నెయ్యి బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు. చద్దుల బతుకమ్మ ఆశ్వయుజ అష్టమి నాడు ఆదేరోజు దుర్గాష్టమిని జరుపుకుంటారు. ఐదురకాల నైవేద్యాలు తయారు చేస్తారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, లెమన్ రైస్, కొబ్బరన్నం, నువ్వులన్నం. తొమ్మిది రోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు.

తొమ్మిది రోజులు వివిధ పేర్లతో పూజలు

తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. ఈ రోజుల్లో ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూల పండుగ జరుపుకోవటానికి తయారవుతారు. ఈ తొమ్మిది రోజులలో వీరు రోజూ బతుకమ్మలు చేసి, ప్రతీ సాయంత్రం వాని చుట్టూ తిరుగుతూ ఆడుతారు. ఆ తరువాత దగ్గరలో ఉన్న జలాలలో నిమజ్జనం చేస్తారు.

ధ్రువీకరణ పత్రాల పరిశీలనపై శిక్షణ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా నూతన ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి ఫలితాలు విడుదల చేసి ధ్రువకరణ పత్రాలు పరిశీలన కోసం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో పరిశీలన చేసే బృందాలకు జిల్లా విద్యాధికారి యాదయ్య జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రత్యేక సంబంధించిన వేసిన కమిటీలో అనుభవజ్ఞులను చూసి కమిటీ వేసినట్లు తెలిపారు. 1:3 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థుల నుండి రెండు సెట్ల సర్టిఫికెట్లు గెజిటెడ్ అధికారితో అటేస్టేషన్ చేసి ఉండేలా చూడాలన్నారు. వెరిఫికేషన్‌కు తప్పనిసరిగా ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు. ఎంపికైనట్లు వచ్చే మెసేజ్‌కు సంబంధించి ప్రింట్ కాపి అభ్యర్థి వద్ద ఉండాలన్నారు. అభ్యర్థుల వద్ద నుండి ప్రత్యేక డిక్లరేషన్ తీసుకోవాలని సూచించారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలనలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పరీక్షల సహాయ కమీషనర్ ఉదయబాబు, జిల్లా సైన్స్ అధికారి, కమ్యూనిటి మొబిలైజింగ్ కోఆర్డినేటర్ కటుకం మధూకర్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

దసరా సెలవులు..
ఇంటి దారి పట్టిన విద్యార్థులు

- కిక్కిరిసిన బస్టాండులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

బుధవారం నుండి దసరా సెలవులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలలకు ఈనెల 14 వరకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో జిల్లా కేంద్రంలోని హాస్టల్లో విద్యార్థులు ఇంటిదారి పట్టారు. దీంతో జిల్లా కేంద్రంలోని రహదారులు రద్దీగా కనిపించాయి. విద్యార్థులను తీసుకువెళ్లడానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తల్లిదండ్రులు జిల్లా కేంద్రానికి చేరుకోవడంతో ఎక్కడ చూసిన విద్యార్థుల సందడి కనిపించింది. సాయంత్రం వరకు జిల్లా కేంద్రంలోని అన్ని హాస్టల్స్ ఖాళీగా కనిపించాయి. ఇదే సందర్భంలో వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులు జనాలతో కిక్కిరిసిపోయాయి. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన తర్వాత ఆక్యుపెన్సీ రేషియో పెరగడంతో పాటు కొన్ని సందర్భాలలో బస్సులలో కాలు పెట్టే పరిస్థితి లేక అనేక మంది ప్రయాణికులు బస్టాండ్ లో అలాగే ఎదురు చూడాల్సి వస్తుంది. మంగళవారం పరిస్థితి మరింత దారుణంగా మారింది. పెద్ద ఎత్తున తల్లిదండ్రులు విద్యార్థులు బస్టాండ్‌కు చేరుకోవడంతో సరిపోయినన్ని బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ ఒకేసారి రద్దీ పెరగడంతో వారు కూడా చేసేదేమీ లేకుండా పోయింది. ఏది ఏమైనా దసరా సెలవులు రావడంతో జిల్లా కేంద్రంలో మంగళవారం ముందస్తుగానే పండగ వాతావరణం కనిపించింది.

మంత్రి వీసీలో జిల్లా అధికారులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిఎస్ శాంతి కుమారి హైదరాబాదు నుంచి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున తెలంగాణ డిజిటల్ ఫ్యామిలీ కార్డుల సర్వేకు పైలెట్ ప్రాజెక్టుగా రెండు గ్రామాలను ఎంపిక చేసి సర్వే చేసేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సర్వేలో ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం చేపట్టిన ఎల్. ఆర్. ఎస్. పథకం క్రింద జిల్లాలో 7 వేల 698 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తు పై రెవెన్యూ, పంచాయితీ రాజ్, మున్సిపాలిటీ, ఇరిగేషన్ అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని చిన్న రాస్పెల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్-17 ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సునీత, పీఈటీ రవి తెలిపారు. ఇటీవల మంచిర్యాలలో నిర్వహించిన జోనల్ స్థాయి ఫుట్ బాల్ పోటీలో ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 6 నుండి 8వ తేదీ వరకు మెదక్‌లోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి అండర్-17 ఫుట్ బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.



కేజీబీవీలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని కేజీబీవీ, తెలంగాణ మోడల్ స్కూల్‌లో జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలతో పాటు అన్ని రకాల సమస్యల పరిష్కారానికి జవహర్ బాల్ మంచ్ పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ బీరుకూరి ప్రవీణ్ బాబు, మాజీ సర్పంచ్ వేముల కృష్ణ, వైద్యులు ఆంజనేయులు, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-మంచిర్యాల

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ హాజరై మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా మనిషి అనారోగ్య భారిన పడకుండా ఉంటారన్నారు. రక్తదాతలకు, నిర్వాహకులను అబినందించారు. అనంతరం రక్త దాతలకు మెమంటోలను అందించారు. ప్రతి సంవత్సరం లయన్స్ ఆర్గనైజెషన్ ఆధ్వర్యంలో రక్తధాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ కో ఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. రక్తదాన శిబిరనికి విశేషా స్పందన లభించిందని 85 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఊప వైద్యధికరిని అనిత, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, చందురి మహేందర్, చంద్ర మోహన్‌గౌడ్, వినయ్ కుమార్, కెమిస్ట్, డ్రగ్గిస్టులు, విద్య సంస్థల ప్రతి నిధులు పలువురు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



నవతెలంగాణ-లక్షెట్టిపేట

మండలంలోని రంగపేట ప్రాథమిక పాఠశాలలో, 2011 నుంచి 2024 వరకు పని చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలు టి లావణ్యను మంగళవారం డా.బీఆర్ అంబేడ్కర్ వారసుల కాలనీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం నాయకులు సీహెచ్ నారాయణ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ఎంతో మంది పిల్లకు ఉన్నతమైన విద్యను అందించి, పిల్లలు పోటీ పరీక్షలలు ఎంపికైయ్యే విదంగా పిల్లలకు బోధన అందించి పిల్లలకు చదువు కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ తిరుపతి, నాయకులు చిప్పకుర్తి నారాయణ, మండల నాయకులు తోటపల్లిమహేందర్, తోటపల్లి సతీష్, కోడిజుట్టు స్వామి, కలమడుగు సిసింద్రీ, కోడిజుట్టు శివ, కలమడుగు శ్రీకాంత్, బిరుదుల అక్షయ్, మంతెన ప్రదీప్, దాసరి గోవర్ధన్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-కాసిపేట



తెలంగాణ రాష్ట్ర స్థాయి పాఠశాలల అండర్-14 ఫుట్‌బాల్ పోటీలకు కాసిపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి బానోత్ విష్ణు ఎంపికైనట్లు హెచ్‌ఎం మామిడిపెల్లి సాంబమూర్తి మంగళవారం తెలిపారు. పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మందమర్రి మండలం బొక్కలగుట్టలోని హెవన్ ఆఫ్ హోప్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. హెచ్‌ఎంతో పాటు, వ్యాయామ ఉపాధ్యాయుడు భూక్యా రాజన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విష్ణును అభినందించారు.

వ్యక్తిగత భీమా కుటుంబానికి ధీమా

- ఎస్‌బీఐ మేనేజర్ సుబ్బారెడ్డి



నవతెలంగాణ-జైపూర్

ఆపద సమయంలో ఆర్థిక తోడ్పాటు పొందడం కోసం ప్రతి ఒక్కరు వ్యక్తిగత భీమా కుటుంబానికి ధీమా అందుతుందని భీమారం శాఖ ఎస్‌బీఐ మేనేజర్ సుబ్బారెడ్డి అన్నారు. భీమారం ఎస్‌బీఐ బ్యాంక్ ద్వారా వ్యక్తిగత భీమా పొంది ఇటీవల మృతి చెందిన కుటుంబాల వారికి రూ.2 లక్షల చొప్పున భీమా చెక్కులను మంగళవారం అందజేశారు. భీమారం గ్రామానికి చెందిన మాటేటి తిరుపతి, ఆరేపల్లి గ్రామానికి చెందిన తిరుపతమ్మ కుటుంబ సభ్యులకు బ్యాంక్ అధికారులు విజయ్ కుమార్, అజయ్‌తో కలిసి భీమా చెక్కులు అందజేశారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం ద్వారా రూ.436 చొప్పున వ్యక్తి గత బీమా పొందివుండటం సదరు కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందించిందని అన్నారు. కాగా పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరు వ్యక్తిగత బీమా పొందాలని ఈ సందర్భంగా కోరారు.

నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరైన ఏఈఓలు

నవతెలంగాణ-జన్నారం



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ క్రాప్ సర్వేనునిరసిస్తూ మండల ఏఈఓలు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లస్టర్‌లోని ఒక ఏఈఓ 5-8 గ్రామాలు, 6000-10000 ఎకరాలు చూడటం కష్టతరమైనదన్నారు. ఈడీసీఎస్ సర్వేకు గ్రామ స్థాయిలో సహాయకులు నియమించాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు సమస్యలు విన్నవించినా ఇంకా పరిష్కారం చూపలేదన్నారు. ఉన్నత స్థాయి అధికారులు, ఏఈఓలపై డీసీస్ సర్వేకు ఒత్తిడితీసుకురావడం తగదన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు త్రిసంధ్య, దివ్య, సాయి, లవన్, కృష్ణ పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ ప్లాట్ సర్వే వెంటనే పూర్తి చేసుకోవాలి

- ఎంపీఓ శ్రీపతి బాపురావు

నవతెలంగాణ-జైపూర్



మండల పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా ప్లాట్ రెగ్యులర్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్న వారు ప్లాట్ సర్వే వెంటనే పూర్తి చేసుకోవాలని మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు సూచించారు. కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని వెంకట్రావుపల్లి, జైపూర్, నర్వా గ్రామ పంచాయతీ శివారుల్లో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల సర్వే పరిశీలించారు. ప్రణాళిక ప్రకారం నిర్దేశిత లక్ష్యాలతో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలని సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్ సర్వే పూర్తి కానటువంటి ప్లాట్‌లో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం ఉండదని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా దరఖాస్తు దారులు వెంటనే సర్వే పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎర్రజెండా రాజ్యంతోనే పేదల జీవితాల్లో వెలుగులు

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైళ్ల ఆశయ్య



మహాసభలో మాట్లాడుతున్న పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-జన్నారం

భవిష్యత్లో భారతదేశంలో ఎర్రజెండా రాజ్యం వస్తేనే పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైల్లా ఆశయ్య, జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్‌లో సీపీఐ(ఎం) మండల శాఖ మహాసభ నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి జ్యోతి గార్డెన్ వరకు పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలల్లో ఎర్రజెండా రెపరెపలాడుతుందని ఎర్రజెండా ఎక్కడ అనేవాళ్లకి శ్రీలంక ప్రజలు చూపించారన్నారు. ఇకపోతే ఎన్నికల సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యం ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. జాన్నారం మండలంలో అధికంగా గిరిజన ప్రజలు అడవులలో ఆవాసాలు చేసుకొని జీవిస్తున్నారని, వారిని అడవిలో నుంచి బయటకు పంపించే చర్యలకు ప్రభుత్వం పూనుకుందన్నారు. అడవి పై ఆధారపడి జీవిస్తున్న మేదరులను గిరిజనులపై అటవీశాఖ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గోమాశ ప్రకాష్, జన్నారం మండల కార్యదర్శి కనికారం అశోక్ కూకటికారి బుచ్చయ్య, కొండ గొర్ల లింగన్న, అంబటి లక్ష్మణ్ గుడ్ల రాజన్న పోతు విజయశంకర్, ఎస్కే అబ్దుల్లా, జయ ఒడిపెల్లి అంజన్న వివిధ గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఒత్తిడి పెంచుతాం : సీఐటీయూ



నవతెలంగాణ-మందమర్రి

సింగరేణిలో కార్మికులు ఎదురుకొంటున్న సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘంపై ఒత్తిడి పెంచుతామనిసింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రచార కార్యదర్శి మేండే శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కెకె-5 గనికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గెలిచిన సంఘంకు గుర్తింపు పత్రం ఇవ్వడానికి పోరాటం చేశామని, అదేవిధంగా వారు మేనిఫెస్టోలో పెట్టిన అంశాలన్ని రెండు సంవత్సరాల కాల పరిమితిలో అమలు చేయించేలా ఒత్తిడి తెస్తూ ప్రతిపక్షంగా మా బాధ్యత నిర్వర్తిస్తామని అన్నారు. లాభాల వాటా విషయంలో కార్మికుల మన్ననలు పొందలేకపోయారని పోరాటాల సంఘమని గెలిపిస్తే అధికారం ఎక్కువ రోజులు కావాలని ఆలస్యం చేశారని గుర్తింపు పత్రం వచ్చినందున ఇప్పటికైనా స్ట్రక్చర్ సమావేశాల కోసం యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి మొదటి సమావేశంలోనే అలవెన్స్‌లపై ఐటి మాఫీ, సొంతింటి కల, మారు పేర్లు అంశాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గనులపై విడుదల చేసిన లాభాల కరపత్రానికి అసలు లాభాలకు తేడాలు ఉన్నందున సరిచూసుకోవాలని సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు తప్పుడు లాభాలు ప్రకటిస్తున్నారని శ్వేత పత్రాలు విడుదల చేయాలని డిమాండ్ చేసి తీరా గెలిచాక శ్వేత పత్రాలు అడగడమే తప్పు అన్నట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, పిట్ సెక్రటరీ సంకె వెంకటేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చీకటి వంశీ, దొండ నవీన్, ఆదర్శ్, చైతన్యరెడ్డి, రాంబాబు, సీనియర్ నాయకులు అలవల సంజీవ్ పాల్గొన్నారు.

బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-నస్పూర్



సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.33 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీసైదా అన్నారు. మంగళవారం ఆర్కె న్యూటెక్ గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన జెన్కో,ట్రాన్స్కో లకు బొగ్గు విద్యుత్‌ను సరఫరా చేసిందని గత ప్రభుత్వ హయాంలో బొగ్గు అమ్మినవి రూ.12,000 కోట్లు, విద్యుత్ సరఫరా చేసినందుకు రూ.17వేల కోట్ల సింగరేణికి చెల్లించకుండా రూ.29 వేల కోట్ల బకాయి ఉందని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ. నాలుగువేల కోట్ల వరకు బకాయిలు పడిందని, మొత్తం రూ.33 వేల కోట్ల రూపాయల బకాయిలు సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ బకాయిలు చెల్లించకపోతే సింగరేణి సంస్థ అప్పుల్లో కూరుకు పోతుందని దానివల్ల కార్మికులకు వేతనాల చెల్లింపు, సంస్థ విస్తరణ కోసం అభివృద్ధి కోసం మిషనరీ కొనుగోలు కోసం ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వమే అని చెప్పుకు తిరిగే ఐఎన్‌టీయూసీ నాయకులు సింగరేణి సంస్థ మనుగడకు, విస్తరణకు సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం చెల్లించే విధంగా ప్రయత్నాలు చేయాలని వారు సూచించారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు అవినీతికి తావు లేకుండా కార్మికులకు రావాల్సిన ప్రమోషన్స్, ట్రాన్స్ఫర్స్ పారదర్శకంగా చేస్తున్నామన్నారు. కొన్ని కార్మిక సంఘాలు ఏఐటీయూసీని విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని కార్మికుల్లో ఏఐటీయూసీకి ఉన్న ఆదరణ అభిమానాలు చూడలేక కొన్ని కార్మిక సంఘాలు వారి మనుగడ కోసం విమర్శిస్తున్నాయన్నారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీల అమలు కొరకు పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి సంపత్, ఫిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు గజ్జి రమేష్, చంద్రశేఖర్, సిద్ధం అజయ్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్పత్తి 61 శాతం

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో సెప్టెంబర్ నెలలో 61శాతం బొగ్గు ఉత్పత్తి అయినట్లు శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూగర్భ గనులలో 84 శాతం ఉత్పత్తి సాధించమని, ఉపరితల గనులలో 52 శాతం ఉత్పత్తి సాధించమని అన్నారు. అధిక వర్షాల కారణంగా ఉపరితల గనుల్లో ఉత్పత్తికి విఘాతం కలిగినట్లు తెలిపారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో రహదారులు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటుతో పాటు మొక్కలు నాటినట్లు తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటి వరకు 3470 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. శ్రీరాంపూర్‌లో 3470 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌ఓ టూ జీఎం సత్యనారాయణ, ఇన్‌చార్జి డీజీఎం (పర్సనల్) రాజేశ్వర్ రావు, డీజీఎం(ఐఈడి) చిరంజీవులు పాల్గొన్నారు.

ఘనంగా ముదస్తు బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం, కళా సాంస్కృతిక విభాగం, మహిళా సాధికరతా విభాగాల సంయుక్త అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క రకాల పూవులను తీసుకువచ్చి మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు బతుకమ్మలను తయారు చేశారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సంతోష్ మహాత్మ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ సంప్రదాయంగా వస్తున్న ఒక గొప్ప సంస్కృతి అని కొనియాడారు. బతుకమ్మలో తెలంగాణ పల్లె జీవితం కనిపిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ ప్రాధాన్యత మరువలేనిది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శంకరయ్య తెలుగు విభాగం అధ్యక్షులు కల్చరల్ కోఆర్డినేటర్ డా. తన్నీరు సురేష్, ఐక్యుఏసి కో ఆర్డినేటర్ ప్రేమలత అధ్యాపకులు తిరుపతి, సంతోష్, నాగేశ్వర్, చంద్రశేఖర్ రాజ్ కుమార్, కవిత మల్లన్న సంధ్యారాణి , స్వప్న శ్రీనివాస్, మహేశ్ కుమార్, నాగేందర్, బోధనేతర సిబ్బంది మల్లారెడ్డి, శ్రీనివాస్, శంకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్ పాఠశాలలో..

మంచిర్యాల : జిల్లా కేంద్రంలోని ఆల్ఫోర్స్ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రంగు రంగు పూలతో బతుకమ్మలు పేర్చి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. చిన్నారులు, ఆల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ అనేది సంప్రదాయ పండగ అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో విజయం, ఆనందం, ఆరోగ్యం ఎపుడు ఉండాలని కోరారు. ముందస్తు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

బాధితుడికి అండగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు



నవతెలంగాణ-మందమర్రి

ఇటీవల ఇంటిపై నుండి జారిపడడంతో కామెర ఆనంద్ వెన్ను విరిగింది. వైద్యం చేయించుకొని హైదరాబాదు నుంచి ఆనంద్ ఇంటికి రావడంతో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల యూనియన్ సభ్యులు మంగళవారం ఆనంద్ ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.5000 చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుల వెంటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్, కోశాధికారి బద్రి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ఉపాధ్యక్షులు సుజిత్, లక్కిరెడ్డి, అనిధర్‌రెడ్డి, కార్యదర్శి బాధవత్ కృష్ణ, కార్యనిర్వహణ కార్యదర్శి జూపక సది, మూల అశోక్‌రెడ్డి, గణేష్, కుడిపూడి రాము పాల్గొన్నారు.

రెజ్లింగ్ పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-జన్నారం

జోనల్ స్థాయి రెజ్లింగ్ పోటీలలో మండలంలోని ఇంధన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేందర్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అద్వర్యంలో ఆగస్టు 30న లక్షెటిపెట్‌లో జరిగిన జోనల్ స్థాయి రేజ్లింగ్ పోటీలలో ఇందన్‌పెల్లి జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్-17 విభాగంలో ఇద్దరు ఐశ్వర్య, గంగాదేవిలు, అండర్-14 విభాగంలో ముగ్గురు కాజల్, 8 దివ్య, సహస్రలు ఎంపికయ్యారని, వీరు ఈ నెల 3 నుంచి 5 వరకు నారాయణపేట జిల్లా (ఉమ్మడి మహబూబ్‌నగర్)లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ శివనూరి తిరుపతిలు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాడి రాజన్న, శ్రీకంట శర్మ లక్ష్మణ్, అంజన్న, లక్మినారాయణ, పార్వతి, కొండు పృధ్వి పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-దండేపల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తనతో పాటు పదో తరగతి చదువుకున్న మిత్రులు తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మేమున్నామంటూ స్నేహం విలువ చాటి చెప్పారు. ఇటీవల నర్సాపూర్ గ్రామానికి చెందిన నరేష్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడగా 2005 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆయన కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గరిగే మురళి, ఆడే రమేష్, కొప్పుల రవి కిరణ్, సురేందర్, సునీల్ పాల్గొన్నారు.

నేటి నుంచి కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-మంచిర్యాల



సామజిక ఉద్యమ సారధి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భావించి 26 సంవత్సరాలు పూర్తయినా నేపథ్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 2 నుండి 5 తేదీ వరకు ఆవిర్భావ వేడుకలు నిర్వహించ నున్నట్లు జిల్లా కార్యదర్శి దుర్కే మెహన్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో కేవీపీఎస్ జెండాలు ఎగురావేస్తూ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని కోరారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాజేశం, నానీ కుమార్, రాజ్ కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

దొంగతనాలపై పోలీసుల సూచన

నవతెలంగాణ-మందమర్రి

దసరా సెలవుల దష్ట్యా దొంగ తనాలపై సీఐ శశిధర్ రెడ్డి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఊళ్లకు వెళ్ళే వారు ఇంటిని గమనించమని ఇరుగుపొరుగు వారికి చెప్పి వెళ్లాలన్నారు. సర్కిల్ పరిధిలో నేను సైతం, కమ్యూనిటీ ద్వారా ప్రజలు, దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కమ్యూనిటీ సీసీ కెమెరాలలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని సీసీ కెమెరాల ద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించడం జరిగిందని తెలిపారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. ఇంటికి తాళం వేసి తాళం కనబడకుండా కర్టెన్ వేయాలి. ఒక గదిలో లైటు వేసి ఉంచాలని, విలువైన వస్తువుల సమాచారాన్ని, ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదన్నారు.

కుస్తీ పోటీలకు అచలాపూర్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-తాండూర్



రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు జెడ్పీహెచ్ఎస్ అచలాపూర్ విద్యార్థినులు ఎంపికైనట్టు హెచ్ఎం ఉమాదేవి, పీడీ సాంబమూర్తి తెలిపారు. లక్షెట్టిపేట్‌లో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి కుస్తీ పోటీలలో అండర్-17 విభాగంలో 8వ తరగతికి చెందిన హర్షిత, శ్రీవల్లి గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు అండర్-14 విభాగంలో ఏడో తరగతికి చెందిన ఈశ్వరి గోల్డ్ మెడల్ సాధించినట్టు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ నారాయణపేటలో నిర్వహించే రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో వీరు పాల్గొననున్నట్టు పేర్కొన్నారు. ఈ ఎంపికైనటువంటి విద్యార్థినులను అమ్మఆదర్శ పాఠశాల చైర్మెన్ చిలకమ్మ గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-బెజ్జూరు



మంచినీటి సహాయకులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల సర్కిల్ మిషన్ భగీరథ ఎస్ఈ రవీందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మిషన్ భగీరథ మంచినీటి సహాయకులకు మోటార్ల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మిషన్ భగీరథ సంబంధించిన విద్యుత్ మోటార్ల వినియోగం గురించి వివరించారు. గ్రామాల్లో ప్రజలకు మిషన్ భగీరథ నేటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. విద్యుత్ మోటార్ల వాడకంపై సహాయకులకు సమగ్రంగా శిక్షణ కల్పించారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఈఈ వెంకటపతి, ఏఈ అభిలాష్, శిక్షకుడు సునీల్ ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయాలని జిల్లా ఎస్పీ టీవీ శ్రీనివాసరావు తెలిపారు. ఎస్సై శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు కేటాయించిన ప్రొబెషనరీ ఎస్సైలు అనిల్, సర్తాజ్ పాషాలు మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మమేకమై పోలీసులు పని చేయాల్సి ఉంటుందన్నారు. విధులను బాధ్యతయుతంగా నిర్వహిస్తూ, ఎటువంటి రిమార్క్ లేకుండా పని చేయాలన్నారు.

మహిళల రక్షణకు ప్రాధాన్యత..

మహిళలు, చిన్నపిల్లల రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని, సమస్యలపై నిర్భయంగా సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా షీటీం, భరోసా సెంటర్ ద్వారా 38 హాట్ స్పాట్‌లలో 10 అవగాహన కార్యక్రమాలతో పాటు, 4 కేసులలో కౌన్సిలింగ్ ఇచ్చినట్లు, మహిళలు చిన్నపిల్లల రక్షణ సమస్యలపై ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564, కాగజ్‌నగర్ డివిజన్ షీటీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

బారెగూడలో పాక్షికంగా ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-బెజ్జూరు

మండలంలోని బారేగూడ గ్రామంలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో పాక్షికంగా ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన తేలి బాపు పిచికారి చేసే స్ప్రేయర్‌లో పెట్రోల్ వస్తుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న పొయ్యిలోని నిప్పు పెట్రోల్ క్యానుకు అంటుకోవడంతో మంటలు చెలరేగి వ్యాపించాయి. దీంతో ఇల్లు పాక్షికంగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో తేలి శంకరమ్మ చేతులకు స్వల్పంగా గాయాలయ్యాయి. గాయపడ్డ క్షతగాత్రురాలిని చికిత్స కోసం కాగజ్‌నగర్ పట్టణానికి తరలించారు. మంటల్లో ఇంట్లోని వస్తువులు దగ్ధమయ్యాయి. స్థానికులు మంటలర్పి వేయడంతో పెను ప్రమాదం తప్పింది.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



నవతెలంగాణ-లక్షెట్టిపేట

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్తూరు గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై పి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన సిరికొండ సత్తయ్య(48) ద్విచక్రవాహనంపై నుంచి పడి మృతి చెందాడు. మృతుడు కొత్తూరు గ్రామానికి చెందిన జునుగురి శ్రీనివాస్ అనే వ్యక్తి ద్విచక్రవాహనం వెనుకాల కూర్చొని వెంకట్‌రావుపేట గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా, శ్రీనివాస్ తన హీరో గ్లామర్ బైక్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి పడేయడంతో తల వెనుక భాగం రక్తస్రావం అయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని పీఆర్టీయూఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు కోరారు. జిల్లా విద్యాధికారి యాదయ్యను సంఘం తరపున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలన్నారు. బదిలీ పొందిన ఉపాధ్యాయులను డీఎస్సీ నియామకాల కంటే ముందుగా విడుదల చేయాలని, టీచర్ లేని పాఠశాలలకు ముందుగా ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునార్కర్ అనిల్, కుమ్మరి రవి, మడవి హనుమంతు, దొంతిరాజు, వేణుగోపాలరావు, వెంకటేశ్వర్లు, అబ్దుల్ లతీఫ్, దెబ్బటి సత్యనారాయణ, చెరుకుపల్లి శ్రీనివాస్, సదాశివ్, పర్స చంద్రశేఖర్, ఉదయ బాబు, వాసాల ప్రభాకర్, మహేశ్వరరావు, తన్నీరు మురళి, అంజయ్య పాల్గొన్నారు.



అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నేటి నుండి దసరా సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో ఆయా ప్రభుత్వ ప్రయివేటు, కళాశాలలు, పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. బతుకమ్మలను ముస్తాబు చేసి సంప్రదాయ రీతిలో వేడుకలను జరుపుకున్నారు. చిన్నారులు తమచిట్టి చేతులతో బతుకమ్మలను తీసుకురాగా.. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో ఉంచి వేడుకలను ఘనంగా జరిపారు. తీరొక్క పువ్వులతో అందంగా బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నృత్యాలు చేసి సంబురంగా ఆడి పాడారు.

జైనథ్ : మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల జామినిలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు , ఉపాధ్యాయురాళ్లు, గ్రామ యువతుల బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ యాదవ్, ఉపాధ్యాయులు జ్యోతి, జయశ్రీ, లక్ష్మణ్, గంగన్న, పెంటపర్తి ఊశన్న, గ్రామస్తులు ఇందు, యశోద, ప్రతిభ, లలితా, అనూరాధ, వనజ, బిందు, జయశ్రీ పాల్గొన్నారు.

నేరడిగొండ : మండలంలోని వడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు ఏలేటి భూమారెడ్డి, పాఠశాల సిబ్బంది డి.భారతి, లక్ష్మీనారాయణ స్వామి, సుభాష్ నాయక్, అనిత, నాగన్న, కిష్టన్న, ఖాజాబీ, కవిత, క్రాంతి కిరణ్, నయీమ్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చోడ : మండలంలోని బోరిగమ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులాలతో బతుకమ్మలను తయారు చేసి పాటల నడుమ నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుంధతి సురేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రమాకాంత్, గ్రామ పెద్దలు పోశాలు యాదవ్, ఆసిఫ్ ఖాన్, సురేందర్ రెడ్డి, రమేష్, గంగారెడ్డి, ఉపాధ్యాయులు వినోద్ కుమార్, నిఖిలేష్, సాంబన్న, విజయకుమార్, రవితా, త్రివేణి, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

కడెం : సద్దుల బతుకమ్మ పర్వదిన సంబరాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాలలో విద్యార్థినీ, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం బోయిని వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నార్నూర్ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలతో పాటు వివిధ పాఠశాలలు, కళాశాలలో ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. పులతో బతుకమ్మను చేసి బతుకమ్మ పాటలపై విద్యార్థినులు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జవహర్ లాల్, ఏంపీఓ స్వప్నశీలా, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

తలమడుగు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని సుంకిడి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుమ్మ సంబరాలను నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగు పువ్వులతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రామేశ్వరరావు, ఉపాధ్యాయురాలు సుజాత, వాణి, సరస్వతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి, గజానన్, రాంరెడ్డి, సుకుమార్ పెట్కూలే, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి, పీడీ జి.నాందేవ్, సత్యనారాయణ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్

ఖానాపూర్ : పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల బతుకమ్మలను తయారు చేసుకొని పాఠశాలలో ప్రదర్శించారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలతో సంబరాలను నిర్వహించారు. ఈ బతుకమ్మల పోటీలలో ఆసూరి శ్రీలక్ష్మి పదవ తరగతి విద్యార్థినికి చక్కని బతుకమ్మను అలంకరించినందుకు మొదటి బహుమతి గెలుపొందారు. ఇందులో పాఠశాల డైరెక్టర్ గాండ్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రమేష్, డైరెక్టర్ కీర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బేల : మండలంలోని కీర్తన డిగ్రీ కళాశాల ఆవరణలో ముందస్తు బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సాంస్కృతిక విభాగం ఇన్‌చార్జి, ప్రిన్సిపాల్ డా వరప్రసాద్ రావు, వైస్ ప్రిన్సిపాల్ డా గెడం ప్రవీణ్, అధ్యాపకులు బిందు, సౌందర్య, విజయ, సీనియర్ అధ్యాపకులు ఆమోల్, కిష్టారెడ్డి, సాగర్, సంజీవ్, బోధనేతర సిబ్బంది అనికేత్, అర్చన, అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

కాసిపేట : మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ధర్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నుంచి పాఠశాలలకు దసరా సెలవులు కావడంతో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. విద్యార్థినిలు తీరొక్క పూలు తెచ్చి పాఠశాలలో బతకమ్మలను పేర్చి ఆటలాడి సంబరాలు జరిపారు. తెలంగాణా సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక, ప్రపంచంలో నిర్వహించే అతి పెద్ద పూల పండగ బతుకమ్మ వేడుకను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాల్లు పుష్పలత, బండ శాంకరి, జ్యోతి, మాధవి లత, పాల్గొన్నారు.

జన్నారం : మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. వివేకానంద పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆడి పాడారు. సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మ విశిష్టతను తెలిపారు. అనంతరం నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ సతీశ్ గౌడ్, ఇన్‌చార్జి తిరుపతి గౌడ్ పాల్గొన్నారు

జైపూర్ : జైపూర్ మండలం ఇందారం గ్రామ పంచాయతీ దొరగారిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులతో జరుపుకున్న బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతి నగదు ప్రోత్సహకాలు అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థిని స్పందన రూ.5 వేల నగదు ప్రోత్సాహకం అందుకోగా, పూర్వ విద్యార్థి తల్లి పల్ల సూజాత రూ.3 వేలు ద్వితీయ ప్రోత్సాహకం పొందారు. అదేవిధంగా తృతీయ బహుమతిగా పాఠశాల విద్యార్థి తల్లి కే.స్వర్ణిత, రూ.2 వేల నగదు ప్రోత్సహకం అందుకున్నారు. ఇద్దరు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా చదువులో రాణిస్తున్న ముగ్గురు ఉత్తమ విద్యార్థులతో పాటు ఇతర రంగాల్లో బహుముఖ ప్రజ్ఞ కనబరుస్తున్న ముగ్గురు విద్యార్థులకు మూడు వరుస బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు కల్పన, పాఠశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



తలమడుగు



నేరడిగొండ



బేల

పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఐకేపీ వీఓఏల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన జిల్లా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల నుండి పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.18 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి, సెర్ప్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి ఇతర సమస్యలు పరిష్కారించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుద్దు, నాయకులు ఓమాజీ, ప్రమోద్, సుదర్శన్, ధర్మరాజు, శంకర్, రమాదేవి, కళ్యాణి, పద్మ కవిత, సరిత పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-జైపూర్

మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కబర్చిన విద్యార్థులకు మంగళవారం ఎంపీఓ శ్రీపతి బాపూరావు ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. స్వచ్ఛ గ్రామ పంచాయతీ, స్వచ్ఛ పాఠశాల, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ భారత్ శీర్షికలపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు నక్షత్ర, అశ్విత, వైశాలి, ప్రభాస్‌లు ప్రతిభ కనబర్చి బహుమతులు గెలుపొందారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అలిస్ మాధుర్య, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, సత్యనారాయణ, రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ అభ్యర్థుల గందరగోళం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ ప్రక్రియకు సంబంధించి ఫలితాలు విడుదల చేసి మంగళవారం నుండి ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని ప్రభుత్వంతో పాటు జిల్లా అధికారులు కూడా ప్రకటించారు. దీన్ని ఆసరాగా చేసుకుని జిల్లా కేంద్రంలోని నిర్దేశించిన ప్రాంతం బాలుర పాఠశాలకు అభ్యర్థులు ఉదయం చేరుకోగా, వారికి సమాధానం ఇచ్చేవారు లేకపోవడంతో తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. మొబైల్ లేదా ఈమెయిల్‌లకు సంక్షిప్త సందేశాలు వచ్చిన తర్వాత సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం రావాలని విద్యాధికారులు చెప్పడంతో ఉసురుమంటూ తిరిగి వెళ్లిపోయారు.

ఘనంగా ఆశ్రమ పాఠశాలల జోనల్ స్థాయి క్రీడా పోటీలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని గిరిజన క్రీడ పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ అధికారిని రమాదేవి అధ్యక్షతన జోనల్‌స్థాయి పోటీలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కోవలక్ష్మి, మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడం సంతోషమన్నారు. క్రీడలు విద్యార్థుల మధ్య పోటీ తత్వాన్ని పెంచుతాయన్నారు. క్రీడారంగ అభివృద్ధి కోసం మరిన్ని చర్యలు తీసుకొని జిల్లాలోని క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి మాట్లాడుతూ ఆసిఫాబాద్ జైనూర్, కాగజ్‌నగర్ డివిజన్‌లతో పాటు మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల డివిజన్ల నుంచి 900 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు. జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి మాట్లాడుతూ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు నవంబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయికి గిరిజన క్రీడోత్సవాల్లో పాల్గొంటారన్నారు. అంతకుముందు ముఖ్య అతిథులకు విద్యార్థులు గౌరవ వందనం చేశారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ ఉద్దవ్, జీసీడీఓ శకుంతల, ఏటీడీఓలు చిరంజివి, హుస్సేన్, శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా క్రీడాల అధికారి బండ జీవరత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగు, సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయులు క్రీడా పాఠశాల కోచ్‌లు విద్యాసాగర్, అరవింద్ పాల్గొన్నారు.

మిల్లులో నెలకొన్న సమస్యలపై అధికారులు స్పందించాలి

నవతెలంగాణ - కాగజ్‌నగర్

సిర్పూర్ పేపర్ మిల్లు, లారీ అసోసియేషన్ మధ్య నెలకొన్న వివాదంలో ప్రభుత్వ అధికారులు స్పందించాలని మిల్లు కార్మికులు కోరారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఐదు రోజులుగా లోడింగ్ నిలిచిపోయిందని, 34 లారీలు రోడ్డుపైనే నిలిచిపోయాయని, 70 కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని తెలిపారు. మిల్లులో ఉత్పత్తి సైతం తగ్గిందని, దీని ప్రభావం కార్మికులపై పడకుండా ఉండేందుకు ప్రభుత్వ అధికారులు స్పందించాలని కోరారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



నవతెలంగాణ-జైపూర్

ఇటీవల కురిసిన వర్షాలతో చెడిపోయిన రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వ పరంగా వివిధ శాఖల నుంచి నిధులు మంజూరు అయినట్టు స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం సెక్రటేరియట్‌లో రాష్ట్ర మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను కలిసి రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వివేక్ విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.57 కోట్లు మంజూరు చేయగా, పంచాయతీరాజ్ శాఖ నుంచి మంత్రి సీతక్క రూ. 21 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు.

గుర్తింపు కార్డులు కలిగి ఉండాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలోని భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల తప్పనిసరిగా కార్మిక గుర్తింపు కార్డు కలిగి ఉండాలని, జిల్లా కార్మిక శాఖ అధికారి రామ్మోహన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి హాజరై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరికీ లేబర్ కార్డు కలిగి ఉండాలని, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్స్ చేయించుకోవాలన్నారు. లేబర్ కార్డు లేనివారు తప్పనిసరిగా కార్డు తీసుకోవాలని అన్నారు. దీనితో ఎన్నో ఉపయోగాలున్నాయన్నారు. కార్డు కలిగిన కుటుంబంలో ఇద్దరి కూతుర్ల వివాహాలకు రూ.30వేలు, కాన్పుకు రూ.30వేలు, అలాగే సహజ మరణానికి రూ.లక్ష 30 వేలు, ప్రమాదవశాత్తు చనిపోతే రూ.6లక్షల 30 వేలు ప్రభుత్వం ద్వారా పొందవచ్చన్నారు. కార్మిక గుర్తింపు కార్డులు లేని వారు వెంటనే వాటిని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అధికారి విజయ్, కంప్యూటర్ ఆపరేటర్ కాలిక్, కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొరారి కమలాకర్, మండల ఉపాధ్యక్షులు పోట్కర్ రామచందర్, మండల కార్యదర్శి ధర్మాయి రవి, మండల కోశాధికారి పులగం సదయ్య, కమిటీ మెంబర్స్ నాగపురి మనోహర్, పెద్దపల్లి మహేష్, అఫ్రోజ్ పాల్గొన్నారు.